A

Enter the Registered Number

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

Series
వర్గము
**A**

# GS/OBAF/500

# 2025

# SCREENING TEST

**(English & Telugu Versions)**

| Question Booklet Sl. No. |
|---|
| 208633 |

Time : **150** Minutes
సమయము : **150** నిమిషములు

Max. Marks : **150**
మొత్తం మార్కులు : **150**

## నిర్దేశములు (Instructions in English – Next Page)

1. ప్రశ్న పత్రములో **150** ప్రశ్నలున్నవి, (పార్ట్-A) 1 నుండి 75 ప్రశ్నలు - జనరల్ స్టడీస్ మరియు మెంటల్ ఎబిలిటి మరియు (పార్ట్-B) 76 నుండి 150 ప్రశ్నలు - జనరల్ సైన్స్ మరియు జనరల్ మేథమెటిక్స్‌లకు సంబంధించినవి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు కేటాయించబడినది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తగ్గించడం జరుగుతుంది.

2. ప్రశ్న పత్రములో అన్ని ప్రశ్నలు ముద్రింపబడినవో లేవో చూసుకొనవలెను. ప్రశ్న పత్రములో గాని, OMR సమాధాన పత్రములో గాని ఏదైనా లోపమున్నచో దాని స్థానములో వేరొకదానిని వెంటనే తీసుకొనవలెను. OMR సమాధాన పత్రములో రెండు కాపీలు కలవు. వాటిని విడదీయరాదు. మొదటి కాపీలో పెట్టిన గుర్తులు రెండవ కాపీలో కూడా వస్తాయి. మొదటి కాపీ (ఒరిజినల్) మూల్యాంకనం కోసం పంపబడును మరియు రెండవ కాపీని (నకలు) ని అభ్యర్థి తీసుకెళ్ళవచ్చు.

3. మీ యొక్క Registered Number ప్రశ్న పత్రము పై భాగములో వ్రాయవలెను. మొదటి పేజీ కుడివైపు పై మూలలో ప్రశ్న పత్రము యొక్క వర్గము Ⓐ అని గాని Ⓑ అని గాని Ⓒ అని గాని Ⓓ అని గాని ముద్రించబడినది. OMR సమాధాన పత్రము ఒకటవ (Side-1) కుడివైపు పై భాగములో పార్ట్ C నందు ప్రశ్నపత్రము యొక్క వర్గము Ⓐ Ⓑ Ⓒ Ⓓ లు ముద్రించబడినవి. **మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును, సమాధాన పత్రములోని సరియగు వృత్తమును బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్ది నింపవలెను. జెల్ పెన్నులు/పెన్సిల్స్ ఉపయోగించకూడదు.**

**OMR సమాధాన పత్రంలో ప్రశ్న పత్రము యొక్క వర్గమును నింపు విధానము :**

ఉదా : మీ ప్రశ్న పత్రము యొక్క వర్గము **A** అయినచో, ఈ క్రింద చూపిన విధంగా నింపవలెను.

● Ⓑ Ⓒ Ⓓ

**మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును (Series), సమాధాన పత్రము ఒకటవ వైపున పార్ట్ C లో బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్దకపోయినా లేక ప్రశ్న పత్ర వర్గము ఖచ్చితముగా తెలుసుకొనుటకు వీలు లేకుండా ఉన్నా, మీకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే మీ సమాధాన పత్రము పరిగణించబడదు (Invalidated). దీనికి ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.**

4. పర్యవేక్షకుని (Invigilator) యొక్క సంతకం, OMR సమాధాన పత్రం పై భాగములో నిర్దేశించిన స్థలములో పొందవలెను. సదరు పర్యవేక్షకుని సంతకం OMR సమాధాన పత్రంలో లేకపోయినచో అది పరిగణించబడదు.

5. ప్రశ్న పత్రం ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి అనువదించబడింది. **సమాధాన పత్రం మదింపు చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్న పత్రం ప్రామాణికముగా తీసుకొనబడును.**

6. ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానములు ఇవ్వబడినవి. అందులో సరియగు సమాధానము ఎన్నుకొని, దానిని OMR సమాధాన పత్రంలో కేటాయించబడిన వృత్తములలో ఒక వృత్తమును పూర్తిగా రుద్ది నింపవలెను. ఒకదానికన్నా ఎక్కువ వృత్తములను నింపినచో, ఆ సమాధానము **పరిగణించబడదు.** వృత్తమును పూర్తిగా రుద్ది నింపుటకు బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్ను వాడవలెను. అనవసరపు మరకలు లేదా గుర్తులు పెట్టరాదు. OMR సమాధాన పత్రంలో ఎక్కడైనా **వైట్‌నర్/బ్లేడ్/ఎరేజర్/చాక్ పౌడర్ ఉపయోగించడం లేదా OMR సమాధాన పత్రంలో సమాధానాలను మార్చడానికి ఏవిధమైన దిద్దుబాటు చర్యలు చేసినా మొత్తం సమాధాన పత్రం పరిగణించబడదు.**

**ఉదా :** ప్రశ్న యొక్క క్రమసంఖ్య **1** కి సమాధానం **(2)** అయినప్పుడు, దానిని ఈ క్రింది విధంగా గుర్తించవలెను.

1 | ① | ● | ③ | ④ |

7. OMR పత్రమును మడవటం గాని, చింపటం గాని, గీతలు గీయటం గాని, పిన్ చేయటం గాని లేదా ఏదైనా రఫ్ వర్క్ గాని చేసినచో, మీ OMR సమాధాన పత్రం **పరిగణించబడదు.**

8. సమాధానములను ప్రశ్నపత్రము పై **గుర్తించరాదు.** దీనిని అతిక్రమించినచో తీవ్రంగా పరిగణించబడుతుంది.

9. కాలిక్యులేటర్లు, మ్యాథమెటికల్/లాగ్ టేబుల్స్, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ ఇన్‌స్ట్రుమెంట్స్ మొదలైన ఏ రకమైన ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాల్‌లోకి తీసుకొని రాకూడదు. ఆ విధమైన పరికరాలను కలిగి ఉన్నట్లైతే దానిని చీటింగ్‌గా పరిగణించి, కఠినమైన చర్య తీసుకోబడును.

10. G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016 ప్రకారం, ఏ అభ్యర్థి అయినా చీటింగ్/కాపీ మొదలగునవి చేయడానికి ప్రయత్నించినట్లైతే వారు అభియోగము (పోలీసు కేసు) మరియు బహిష్కరణకు గురి అవుతారు.

11. పరీక్ష హాలులో అభ్యర్థులు పరీక్ష పూర్తి అయ్యే వరకు ($2\frac{1}{2}$ గంటలు) ఉండవలెను. ఏ అభ్యర్థి గాని పరీక్ష మధ్యలో ఎట్టి పరిస్థితులలోనూ బయటకు పంపబడరు.

12. పరీక్ష హాలును వదిలి వెళ్ళునపుడు, అభ్యర్థి తన OMR సమాధాన పత్రం పైనున్న పత్రము (ఒరిజినల్) ను అక్కడ ఉన్న పర్యవేక్షకునికి (Invigilator) ఇచ్చి, రెండవ OMR సమాధాన పత్రంను (నకలు) తీసుకొని వెళ్ళవచ్చును. OMR సమాధాన పత్రం (Original) ను వెంట తీసుకొనివెళ్ళినచో క్రిమినల్ నేరంగా పరిగణించబడును.

## INSTRUCTIONS

1. The Question Paper contains **150** questions. (Part-A) 1 to 75 questions relate to General Studies and Mental Ability and (Part-B) 76 to 150 questions relate to General Science and General Mathematics. Each question carries 1 mark. For each wrong answer $1/3^{rd}$ mark will be deducted.

2. Please check the Question Paper and ensure that it contains all the questions. If you find any defect in the Question Paper or OMR Answer Sheet, please get it replaced immediately. The OMR Answer Sheet is in duplicate. Do not separate the copies. The markings on the first page will automatically come on the second copy also. The first copy (Original) will be retained for evaluation and the second copy (Duplicate) can be taken by the candidate.

3. Write your Registered Number on the top of the Question Paper. On the right hand corner of the first page, the Question Paper Series is printed as Ⓐ or Ⓑ or Ⓒ or Ⓓ. On the OMR Answer Sheet, Side-1 at the right top corner at Part C, the Question Paper Series is printed as Ⓐ Ⓑ Ⓒ Ⓓ. **Darken the appropriate circle, as per your Question Paper Series with Blue/Black Ball point pen. Gel pens/pencils are not allowed.**

**Example to fill up the Question Paper Series on the OMR Answer Sheet**

If your Question Paper Series is **A**, please fill as shown below :

● Ⓑ Ⓒ Ⓓ

***If you have not marked the Question Paper Series on the OMR Answer Sheet, Side-1 at Part C with blue/black ball point pen, or marked in a way that it leads to discrepancy in determining the exact Question Paper Series, then your Answer Sheet will be invalidated without any further notice. No correspondence will be entertained in the matter.***

4. Please get the signature of the Invigilator affixed in the space provided at the top of the OMR Answer Sheet. An OMR Answer Sheet without the signature of the Invigilator will be **invalidated**.

5. The Question Paper is set in English and translated into Telugu language. **The English version will be considered as the authentic version for valuation purpose**.

6. Each question is followed by 4 answer choices. Of these, you have to carefully select one correct answer and mark it on the OMR Answer Sheet by completely darkening the appropriate circle for the question. If more than one circle is darkened, the answer will not be valued at all. Use Blue or Black Ball point pen to make thick mark to fill the circle completely. Make **no** other stains or marks. Using **Whitener/Blade/Eraser/Chalk Powder anywhere on the OMR Answer Sheet or any kind of tampering to change the answers on OMR Answer Sheet will lead to invalidation of the entire OMR Answer Sheet.**

   **e.g.** : If the answer for Question No. **1** is Answer choice **(2)**, it should be marked as follows :

   1 | ① | ● | ③ | ④ |

7. Do **not** fold, tear, wrinkle, tie, staple, do any rough work or make any stray marks on the OMR Answer Sheet. Otherwise your OMR Answer Sheet will be **invalidated**.

8. Do **not** mark answer choices on the Question Paper. Violation of this will be viewed seriously.

9. Any type of Electronic Devices such as Calculators, Mathematical/Log Tables, Mobile Phones, Bluetooth instruments etc., should not be brought into the Examination Hall. If found in possession of such devices, it will be considered as cheating and strict action taken.

10. As per G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016, if any candidate attempts to use any means to cheat/copy etc., he/she is liable for prosecution (Police Case) and debarment.

11. Candidates should stay in the Examination Hall till expiry of Full Time i.e. 2½ Hours. No candidate shall be allowed to leave the Hall in the middle of the examination under any circumstances.

12. Before leaving the examination hall, the candidate should hand over the OMR Answer Sheet top sheet (Original) to the Invigilator and carry the bottom sheet (Duplicate) for his/her record. Carrying away Original OMR Answer Sheet will be a criminal offence.

## PART – A

## GENERAL STUDIES AND MENTAL ABILITY

1. What is the name of the first private Indian rocket launched in 2022 ?

(1) Vikram-S (2) Agni-V (3) RLV-TD (4) SSLV-D1

2022 లో ప్రయోగించబడిన మొదటి ప్రైవేట్ భారతీయ రాకెట్ పేరు ఏమిటి ?

(1) విక్రమ్–ఎస్ (2) అగ్ని–వి (3) ఆర్ఎల్వి–టిడి (4) ఎస్ఎస్ఎల్వి–డి1

2. Who is the current DRDO, Chairman/Secretary of the Department of Defence R&D ?

(1) Dr. G. Satheesh Reddy (2) Dr. Samir V. Kamat

(3) Dr. Tessy Thomas (4) Dr. A.P. Adhi Reddy

ప్రస్తుత ఛైర్మన్, DRDO / రక్షణ శాఖ R&D కార్యదర్శి ఎవరు ?

(1) డాక్టర్ జి. సతీష్ రెడ్డి (2) డాక్టర్ సమీర్ వి. కామత్

(3) డాక్టర్ టెస్సీ థామస్ (4) డాక్టర్ ఎ. పి. ఆది రెడ్డి

3. When was the Digital India Mission launched ?

(1) 2005 (2) 2015 (3) 2010 (4) 2020

డిజిటల్ ఇండియా మిషన్ ఎప్పుడు ప్రారంభించబడింది ?

(1) 2005 (2) 2015 (3) 2010 (4) 2020

4. Which Indian agency is responsible for Cyber Security ?

(1) RAW (2) CERT-In (3) ISRO (4) NITI Aayog

సైబర్ భద్రతకు ఏ భారతీయ సంస్థ బాధ్యత వహిస్తుంది ?

(1) రా (2) సెర్ట్–ఇన్ (3) ఇస్రో (4) నీతి ఆయోగ్

5. Which Indian nuclear reactor is used for research purposes ?

(1) Kaiga (2) Kudankulam (3) Dhruva (4) Narora

పరిశోధన ప్రయోజనాల కోసం ఏ భారతీయ అణు రియాక్టర్‌ను ఉపయోగిస్తారు ?

(1) కైగా (2) కుడంకుళం (3) ధ్రువ (4) నరోరా

6. By which year has India pledged to achieve net-zero carbon emissions ?

(1) 2040 (2) 2050 (3) 2060 (4) 2070

ఏ సంవత్సరం నాటికి భారతదేశం నికర–సున్నా కార్బన్ ఉద్గారాలను సాధించడానికి ప్రతిజ్ఞ చేసింది ?

(1) 2040 (2) 2050 (3) 2060 (4) 2070

7. Which of the following is an example of ex-situ conservation ?

(1) National parks
(2) Wildlife sanctuaries
(3) Botanical gardens
(4) Biosphere reserves

కింది వాటిలో బాహ్య పరిరక్షణకు ఉదాహరణ ఏది ?

(1) జాతీయ ఉద్యానవనాలు
(2) వన్యప్రాణుల అభయారణ్యాలు
(3) బొటానికల్ గార్డెన్‌లు
(4) బయోస్పియర్ రిజర్వ్‌లు

8. Which is India's first national park ?

(1) Kaziranga National Park
(2) Jim Corbett National Park
(3) Sundarbans National Park
(4) Periyar National Park

భారతదేశంలో మొట్టమొదటి జాతీయ ఉద్యానవనం ఏది ?

(1) కాజీరంగ జాతీయ ఉద్యానవనం
(2) జిమ్ కార్బెట్ జాతీయ ఉద్యానవనం
(3) సుందర్‌బన్స్ జాతీయ ఉద్యానవనం
(4) పెరియార్ జాతీయ ఉద్యానవనం

9. The CITES (Convention on International Trade in Endangered Species) regulates

(1) Industrial waste
(2) Trade in endangered species
(3) Wildlife tourism
(4) Agricultural products

CITES (అంతరించిపోతున్న జాతులలో అంతర్జాతీయ వాణిజ్యం పై సమావేశం) వీటిని నియంత్రిస్తుంది.

(1) పారిశ్రామిక వ్యర్థాలు
(2) అంతరించిపోతున్న జాతులలో వ్యాపారం
(3) వన్యప్రాణుల పర్యాటకం
(4) వ్యవసాయ ఉత్పత్తులు

10. How many schedules are there in the Wildlife Protection Act, 1972 ?

(1) 4 (2) 5 (3) 6 (4) 7

వన్యప్రాణుల రక్షణ చట్టం, 1972 లో ఎన్ని షెడ్యూల్‌లు ఉన్నాయి ?

(1) 4 (2) 5 (3) 6 (4) 7

**11.** The most common method of solid waste disposal in India is

(1) Incineration (2) Land filling

(3) Recycling (4) Composting

భారతదేశంలో ఘన వ్యర్థాలను పారవేసేందుకు వినియోగించే అత్యంత సాధారణ పద్ధతి

(1) భస్మీకరణం (2) ల్యాండ్ ఫిల్లింగ్

(3) రీసైక్లింగ్ (4) కంపోస్టింగ్

**12.** A sanitary landfill is different from an open dump because

(1) It does not require land

(2) It uses a liner system to prevent groundwater contamination

(3) It burns waste

(4) It is used only for plastic waste

శానిటరీ ల్యాండ్‌ఫిల్ ఓపెన్ డంప్ కన్నా భిన్నంగా ఉంటుంది ఎందుకంటే

(1) దీనికి భూమి అవసరం లేదు

(2) భూగర్భజల కాలుష్యాన్ని నివారించడానికి ఇది లైనర్ వ్యవస్థను ఉపయోగిస్తుంది

(3) ఇది వ్యర్థాలను కాల్చేస్తుంది

(4) ఇది ప్లాస్టిక్ వ్యర్థాల కోసం మాత్రమే ఉపయోగించబడుతుంది

**13.** The Solid Waste Management Rules, 2016, replaced which earlier set of rules ?

(1) Municipal Solid Waste Rules, 2000

(2) Hazardous Waste Rules, 2010

(3) Plastic Waste Rules, 2011

(4) Biomedical Waste Rules, 1998

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016, మునుపటి ఏ నియమాలను భర్తీ చేసింది ?

(1) మున్సిపల్ ఘన వ్యర్థాల నియమాలు, 2000

(2) ప్రమాదకర వ్యర్థాల నియమాలు, 2010

(3) ప్లాస్టిక్ వ్యర్థాల నియమాలు, 2011

(4) బయోమెడికల్ వ్యర్థాల నియమాలు, 1998

14. Extended Producer Responsibility (EPR) makes manufacturers responsible for

(1) Transporting waste

(2) Collection and recycling of their products after use

(3) Only producing biodegradable plastics

(4) Burning plastic waste

విస్తృతపరిచిన ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ (EPR) తయారీదారులను వేటికి బాధ్యతలను చేస్తుంది ?

(1) వ్యర్థాలను రవాణా చేయడం

(2) ఉపయోగం తర్వాత వారి ఉత్పత్తులను సేకరించడం మరియు రీసైక్లింగ్ చేయడం

(3) బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్‌లను మాత్రమే ఉత్పత్తి చేయడం

(4) ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం

15. The Swachh Bharat Mission (SBM) was launched in

(1) 2012 (2) 2014 (3) 2016 (4) 2018

స్వచ్ఛ భారత్ మిషన్ (SBM) ఈ క్రింది సంవత్సరంలో ప్రారంభించబడింది.

(1) 2012 (2) 2014 (3) 2016 (4) 2018

16. The largest e-waste producing city in India is

(1) Mumbai (2) Bengaluru

(3) Delhi (4) Chennai

భారతదేశంలో అతిపెద్ద ఈ-వ్యర్థాలను ఉత్పత్తి చేసే నగరం

(1) ముంబై (2) బెంగళూరు

(3) ఢిల్లీ (4) చెన్నై

17. The concept of a circular economy in waste management promotes

(1) Using products until they break

(2) Minimizing waste by reusing and recycling materials

(3) Sending all waste to landfills

(4) Banning new product manufacturing

వ్యర్థ పదార్థాల నిర్వహణలో వృత్తాకార ఆర్థిక వ్యవస్థ అనే భావన వీటిని ప్రోత్సహిస్తుంది

(1) ఉత్పత్తులను అవి విచ్ఛిన్నమయ్యే వరకు ఉపయోగించడం

(2) పదార్థాలను తిరిగి ఉపయోగించడం మరియు రీసైక్లింగ్ చేయడం ద్వారా వ్యర్థాలను తగ్గించడం

(3) అన్ని వ్యర్థాలను పల్లపు ప్రాంతాలకు పంపడం

(4) కొత్త ఉత్పత్తుల తయారీని నిషేధించడం

**18.** India's first waste-to-energy plant was established in which city ?

(1) Delhi (2) Mumbai

(3) Hyderabad (4) Bengaluru

భారతదేశంలో మొట్టమొదటి వ్యర్థాల నుండి శక్తి ప్లాంట్ ఏ నగరంలో స్థాపించబడింది ?

(1) ఢిల్లీ (2) ముంబై

(3) హైదరాబాద్ (4) బెంగళూరు

**19.** The Integrated Pest Management (IPM) approach focuses on

(1) Use of only chemical pesticides

(2) Eliminating all pests

(3) Combination of biological, cultural, and mechanical methods for pest control

(4) Increasing pesticide resistance in crops

ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ (IPM) విధానం ఈ కింది వాటిలో వేటిపై దృష్టిపెడుతుంది ?

(1) రసాయన పురుగుమందుల వాడకం మాత్రమే

(2) అన్ని తెగుళ్ళను తొలగించడం

(3) తెగులు నియంత్రణ కోసం జీవ, సాంస్కృతిక మరియు యాంత్రిక పద్ధతుల కలయిక

(4) పంటలలో పురుగుమందుల నిరోధకతను పెంచడం

**20.** As per India's SDG Index 2023, which state ranks highest in SDG implementation ?

(1) Bihar (2) Kerala

(3) Uttar Pradesh (4) Madhya Pradesh

భారతదేశ SDG సూచిక 2023 ప్రకారం, SDG అమలులో ఏ రాష్ట్రం అత్యధిక స్థానంలో ఉంది ?

(1) బీహార్ (2) కేరళ

(3) ఉత్తర ప్రదేశ్ (4) మధ్యప్రదేశ్

**21.** Which of the following is not produced from silk worm ?

(1) Sabra Silk (2) Eri Silk

(3) Muga Silk (4) Kosa Silk

క్రింది వానిలో పట్టుపురుగులతో ఉత్పత్తి చేయనిది ఏది ?

(1) సబ్రా పట్టు (2) ఎరి పట్టు

(3) ముగా పట్టు (4) కోసా పట్టు

**22.** The Central AGMARK Laboratory is located in

(1) Faridabad
(2) Nagpur
(3) Amaravati
(4) Hyderabad

సెంట్రల్ అగ్మార్క్ లాబొరేటరీ ____________ లో కలదు.

(1) ఫరీదాబాద్
(2) నాగపూర్
(3) అమరావతి
(4) హైదరాబాద్

**23.** Which of the following tribes is not a hunting tribe in India ?

(1) Chenchu of Andhra Pradesh
(2) Meena of Rajasthan
(3) Kamar of Madhya Pradesh
(4) Irula of Tamil Nadu and Kerala

భారతదేశంలోని ఈ క్రింది తెగలలో, వేట తెగ కానిది ఏది ?

(1) ఆంధ్రప్రదేశ్‌లోని చెంచు
(2) రాజస్థాన్‌లోని మీనా
(3) మధ్యప్రదేశ్‌లోని కమర్
(4) తమిళనాడు మరియు కేరళలోని ఇరుళ

**24.** Which city is not a part of Golden Quadrilateral ?

(1) Hyderabad
(2) Mumbai
(3) Chennai
(4) New Delhi

గోల్డెన్ క్వాడ్రిలేటరల్‌లో భాగము కాని నగరం ఏది ?

(1) హైదరాబాద్
(2) ముంబై
(3) చెన్నై
(4) న్యూ ఢిల్లీ

**25.** The primary cotton research center in Andhra Pradesh is located at

(1) Nandyal
(2) Guntur
(3) Kadapa
(4) Visakhapatnam

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమిక పత్తి పరిశోధన కేంద్రం ____________ నందు కలదు.

(1) నంద్యాల
(2) గుంటూరు
(3) కడప
(4) విశాఖపట్నం



208633

26. Annamayya district is carved from parts of erstwhile ________ and ________ districts.

(1) Chittoor, Nellore

(2) Nellore, YSR Kadapa

(3) YSR Kadapa, Chittoor

(4) Anantapuramu, Kurnool

అన్నమయ్య జిల్లా పూర్వపు ________ మరియు ________ జిల్లాల భాగాల నుండి ఏర్పడింది.

(1) చిత్తూరు, నెల్లూరు

(2) నెల్లూరు, వైఎస్ఆర్ కడప

(3) వైఎస్ఆర్ కడప, చిత్తూరు

(4) అనంతపురం, కర్నూలు

27. Scientific name of Red Sandalwood is

(1) Pterocarpus indicus

(2) Santalum album

(3) Pterocarpus santalinus`

(4) Santalum indicus

ఎర్రచందనం యొక్క శాస్త్రీయ నామము

(1) టీరోకార్పస్ ఇండికస్

(2) శాంటాలం అల్బమ్

(3) టీరోకార్పస్ సాంటాలీనస్

(4) శాంటాలం ఇండికస్

28. Visakhapatnam Port is protected from sea waves and cyclones by the

(1) Rushikonda

(2) Dolphin's Nose

(3) Kailasagiri Hills

(4) Yarada Hills

విశాఖ రేవును సముద్ర అలలు మరియు తుఫానుల తాకిడి నుంచి పరిరక్షిస్తున్న భూస్వరూపము

(1) ఋషికొండ

(2) డాల్ఫిన్స్ నోస్

(3) కైలాసగిరి కొండలు

(4) యారాడ కొండలు

29. Sri Kalahasthi temple is located on the banks of

(1) Nagavali

(2) Gowthami

(3) Vamshadhara

(4) Swarnamukhi

శ్రీకాళహస్తి గుడి ________ నది ఒడ్డున కలదు.

(1) నాగావళి

(2) గౌతమి

(3) వంశధార

(4) స్వర్ణముఖి

**30.** "Krishna Sastri's pain is the pain of the world; the pain of the world is Sri Sri's pain", who said these words about Sri Sri ?

(1) Devulapalli Krishna Sastri
(2) Viswanadha Satyanarayana
(3) Nanduri Rammohan Rao
(4) Gudipati Venkata Chalam

"కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ, ప్రపంచపు బాధ శ్రీశ్రీ బాధ" అని శ్రీశ్రీ గురించి అన్నది ఎవరు ?

(1) దేవులపల్లి కృష్ణశాస్త్రి
(2) విశ్వనాథ సత్యనారాయణ
(3) నండూరి రామ్మోహన రావు
(4) గుడిపాటి వెంకటాచలం

**31.** Who was the nationalist poet to use the word *Tenugutalli* for the first time in Telugu nationalist writings ?

(1) Rayaprolu Subbarao
(2) Viswanadha Satyanarayana
(3) Gurram Jashua
(4) Kodali Venkata Ratnam

'తెనుగుతల్లి' అనే పదాన్ని మొదటిసారిగా తెలుగు జాతీయవాద రచనల్లో ఉపయోగించిన జాతీయ కవి ఎవరు ?

(1) రాయప్రోలు సుబ్బారావు
(2) విశ్వనాథ సత్యనారాయణ
(3) గుర్రం జాషువా
(4) కొడాలి వెంకట రత్నం

**32.** On December 17, 1917, a delegation of 21 representatives met with Montague to request for forming a separate state for Andhra from the Madras Presidency. Who led this delegation ?

(1) Kasinadhuni Nageswara Rao
(2) Nyapati Subbarao
(3) Konda Venkatappayya
(4) Gadicherla Harisarvottama Rao

1917 డిసెంబరు 17 న మద్రాసు ప్రెసిడెన్సీ నుంచి ఆంధ్రకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ 21 మంది ప్రతినిధుల బృందం మాంటేగ్‌ను కలిసింది. ఈ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించింది ఎవరు ?

(1) కాశీనాథుని నాగేశ్వరరావు
(2) న్యాపతి సుబ్బారావు
(3) కొండా వెంకటప్పయ్య
(4) గాడిచెర్ల హరిసర్వోత్తమరావు

**33.** When did Potti Sriramulu lose his life while doing fast unto death for the forming of separate state for Andhra ?

(1) December 14, 1952
(2) December 15, 1952
(3) December 16, 1952
(4) December 17, 1952

ఆంధ్రకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు ఎప్పుడు ప్రాణాలు కోల్పోయారు ?

(1) డిసెంబర్ 14, 1952
(2) డిసెంబర్ 15, 1952
(3) డిసెంబర్ 16, 1952
(4) డిసెంబర్ 17, 1952

**34.** Which of the following statements related to '*Visalandhra Mahasabha*' is incorrect ?

(1) It was established in November 1949
(2) It was established by Ayyadevara Kaleswara Rao
(3) It was established at Hyderabad
(4) Its first meeting was held at Warangal in 1950

'విశాలాంధ్ర మహాసభ' కు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది ?

(1) ఈ సభ 1949 నవంబరులో స్థాపించబడింది
(2) ఈ సభ అయ్యదేవర కాళేశ్వరరావు స్థాపించాడు
(3) ఈ సభ హైదరాబాద్‌లో స్థాపించబడింది
(4) ఈ సభ తొలి సమావేశం 1950 లో వరంగల్‌లో జరిగింది

**35.** Which of the following is not one of the reasons for the beginning of Telangana Movement in 1969 ?

(1) Failure in the proper implementation of Gentlemen Agreement after the formation of Andhra Pradesh
(2) Assumption that the Andhras were exploiting the resources and the surplus income of Telangana
(3) Assumption that the competition from Andhra in employment opportunities was leading to unemployment among the Telangana youth
(4) AP High Court's verdict that the Mulki Rules are not applicable after the formation of Andhra Pradesh

1969 లో తెలంగాణ ఉద్యమం ప్రారంభం కావడానికి ఈ క్రింది వాటిలో కారణం కానిది ఏది ?

(1) ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత పెద్దమనుషుల ఒప్పందాన్ని సక్రమంగా అమలు చేయడంలో వైఫల్యం
(2) తెలంగాణా వనరులు మరియు మిగులు ఆదాయంను ఆంధ్రావారు దోచుకుంటున్నారనే భావన
(3) ఉద్యోగ అవకాశాలలో ఆంధ్ర నుండి పోటీ తెలంగాణ యువతలో నిరుద్యోగానికి దారితీస్తోందనే భావన
(4) ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ముల్కి నిబంధనలు వర్తించవని ఏపి హైకోర్టు ఇచ్చిన తీర్పు

36. Who said that Directive Principles of the State Policy was "New Magna Carta" ?

(1) M. Y. Pylee
(2) M. K. Gandhi
(3) B. R. Ambedkar
(4) D. D. Basu

రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు "కొత్త మాగ్నా కార్టా" అని ఎవరు అన్నారు ?

(1) ఎం. వై. పైలీ
(2) ఎం. కె. గాంధీ
(3) బి. ఆర్. అంబేద్కర్
(4) డి. డి. బసు

37. In which year, was the Child Labour Prohibition and Regulation Act made ?

(1) 1987
(2) 1985
(3) 1986
(4) 1984

బాల కార్మిక నిషేధం మరియు నియంత్రణ చట్టం ఏ సంవత్సరంలో చేయబడింది ?

(1) 1987
(2) 1985
(3) 1986
(4) 1984

38. Which article deals with 'Universal Franchise' in the Constitution ?

(1) Article 325
(2) Article 320
(3) Article 326
(4) Article 324

రాజ్యాంగంలో 'సార్వత్రిక ఓటు హక్కు' గురించి ఏ అధికరణం తెలుపుతుంది ?

(1) అధికరణం 325
(2) అధికరణం 320
(3) అధికరణం 326
(4) అధికరణం 324

39. Though he/she is not a Member of Parliament of India, but he/she is an integral part of Indian Parliament – Who ?

(1) Prime Minister
(2) Lok Sabha Speaker
(3) President
(4) Deputy Speaker

అతను/ఆమె భారత పార్లమెంటు సభ్యుడు కానప్పటికీ, అతను/ఆమె భారత పార్లమెంటులో అంతర్భాగం – ఎవరు ?

(1) ప్రధాన మంత్రి
(2) లోక్‌సభ స్పీకర్
(3) రాష్ట్రపతి
(4) డిప్యూటీ స్పీకర్

40. Who has the power to create new All India Services in India ?

(1) Lok Sabha
(2) Prime Minister
(3) President
(4) Rajya Sabha

భారతదేశంలో కొత్త అఖిల భారత సర్వీసులను సృష్టించే అధికారం ఎవరికి ఉంది ?

(1) లోక్‌సభ
(2) ప్రధాన మంత్రి
(3) రాష్ట్రపతి
(4) రాజ్యసభ

2086633

**41.** Which Supreme Court Judge introduced Public Interest Litigation (PIL) ?

(1) P. N. Bhagwati (2) D. Y. Chandra Chud
(3) H. J. Kania (4) S. H. Kapadia

ప్రజా ప్రయోజన వ్యాజ్యం (PIL) ని ప్రవేశపెట్టిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎవరు ?

(1) పి. ఎన్. భగవతి (2) డి. వై. చంద్రచూడ్
(3) హెచ్. జె. కనియా (4) ఎస్. హెచ్. కపాడియా

**42.** The first Indian State which established Lokayukta in 1971

(1) Rajasthan (2) Andhra Pradesh
(3) Maharashtra (4) Karnataka

1971 లో లోకాయుక్తను స్థాపించిన మొదటి భారతీయ రాష్ట్రం ఏది ?

(1) రాజస్థాన్ (2) ఆంధ్రప్రదేశ్
(3) మహారాష్ట్ర (4) కర్ణాటక

**43.** Which was the Commission/Committee appointed to study the Fundamental Duties in 1999 ?

(1) Varma Committee (2) M. M. Punchi Commission
(3) Rajamannar Committee (4) Sardar Swaran Singh Committee

1999 లో ప్రాథమిక విధులను అధ్యయనం చేయడానికి ఏ కమిషన్/కమిటీ నియమించబడింది ?

(1) వర్మ కమిటీ (2) ఎం. ఎం. పూంచి కమిషన్
(3) రాజమన్నార్ కమిటీ (4) సర్దార్ స్వర్ణ సింగ్ కమిటీ

**44.** Which is the best measure of a country's economic growth ?

(1) GNP (2) PCI (3) NNP (4) GDP

ఒక దేశ ఆర్థిక వృద్ధిని కొలవడానికి ఉత్తమ కొలమానం ఏది ?

(1) స్థూల జాతీయోత్పత్తి (2) తలసరి ఆదాయం (3) నికర జాతీయోత్పత్తి (4) స్థూల దేశీయోత్పత్తి

**45.** In India the liberal industrial policy was adopted in the year

(1) 1948 (2) 1991 (3) 1956 (4) 1985

భారతదేశంలో ఉదారవాద పారిశ్రామిక విధానాన్ని ప్రారంభించిన సంవత్సరం ఏది ?

(1) 1948 (2) 1991 (3) 1956 (4) 1985

**46.** Open Market operations of RBI are sales and purchases of

(1) Foreign currency (2) Trade bills
(3) Government securities (4) Corporate securities

RBI ఓపెన్ మార్కెట్ కార్యకలాపాలు అంటే ఏ అమ్మకాలు మరియు కొనుగోళ్ళు ?

(1) విదేశీ కరెన్సీ (2) వాణిజ్య బిల్లులు
(3) ప్రభుత్వ సెక్యూరిటీలు (4) కార్పోరేట్ సెక్యూరిటీలు

47. Devaluation of rupee in India was first introduced in the year
(1) 1949 (2) 1966 (3) 1972 (4) 1990

భారతదేశంలో రూపాయి మారక విలువ తగ్గింపును మొదటిసారిగా ప్రవేశపెట్టిన సంవత్సరం ఏది ?
(1) 1949 (2) 1966 (3) 1972 (4) 1990

48. During a period of inflation prices should
(1) Increase (2) Decrease
(3) Constant (4) Fluctuate

ద్రవ్యోల్బణ కాలంలో ధరలు ఎలా ఉంటాయి ?
(1) పెరుగుదల (2) తగ్గుదల
(3) నిలకడ (4) హెచ్చుతగ్గులు

49. Which committee was constituted for reforms in tax structure ?
(1) Narasimham Committee (2) Gadgil Committee
(3) Chelliah Committee (4) Kelkar Committee

పన్నుల వ్యవస్థలో సంస్కరణల కోసం ఏర్పాటైన కమిటీ ఏది ?
(1) నరసింహం కమిటీ (2) గాడ్గిల్ కమిటీ
(3) చెల్లయ్య కమిటి (4) కేల్కర్ కమిటీ

50. In which part of the Indian Constitution can GST be found ?
(1) 12 A of Article 366 (2) 12 A of Article 365
(3) 12 A of Article 364 (4) None

భారత రాజ్యాంగపు ఏ భాగంలో జీఎస్టీని చూడవచ్చు ?
(1) ఆర్టికల్ 366 యొక్క 12 A (2) ఆర్టికల్ 365 యొక్క 12 A
(3) ఆర్టికల్ 364 యొక్క 12 A (4) ఏదీ కాదు

51. Financial Responsibility and Budget Management Act was introduced in the year
(1) 2000 (2) 2001 (3) 2003 (4) 2005

ఫైనాన్షియల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ ఆక్ట్‌ను ఏ సంవత్సరంలో చేసారు ?
(1) 2000 (2) 2001 (3) 2003 (4) 2005

52. The Balance of Payments account records the inflow of foreign exchange on the
(1) Debit side (2) Credit side
(3) Both (1) and (2) (4) None of the above

బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ ఖాతా విదేశీ మారక ద్రవ్య అంతర్గమన ప్రవాహాన్ని ఎక్కడ నమోదు చేస్తుంది ?
(1) డెబిట్ వైపు (2) క్రెడిట్ వైపు
(3) (1) మరియు (2) రెండూ (4) పై వాటిలో ఏవీ కావు

**53.** The portfolio investment by foreign institutional investors is called

(1) FII
(2) FDI
(3) SDR
(4) FEMA

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల పోర్ట్‌ఫోలియో పెట్టుబడిని ఏమని పిలుస్తారు ?

(1) విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు
(2) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి
(3) ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు
(4) విదేశీ మారక నిర్వహణ చట్టం

**54.** Blue Revolution is related with

(1) Fish
(2) Oil Seeds
(3) Milk
(4) Mutton

నీలి విప్లవం దేనికి సంబంధించినది ?

(1) చేపలు
(2) నూనె గింజలు
(3) పాలు
(4) మాంసం

**55.** M. S. Swaminathan was known as

(1) Father of White Revolution
(2) Father of Green Revolution
(3) Father of Pink Revolution
(4) Father of Purple Revolution

M. S. స్వామినాథన్ ఇలా ప్రాచుర్యం పొందినారు

(1) శ్వేత విప్లవ పితామహుడు
(2) హరిత విప్లవ పితామహుడు
(3) గులాబీ విప్లవ పితామహుడు
(4) ఊదా విప్లవ పితామహుడు

**56.** The percentage of agricultural land is very high in all the following states except

(1) Sikkim
(2) Haryana
(3) Punjab
(4) Uttar Pradesh

ఈ కింది అన్ని రాష్ట్రాలలో వ్యవసాయ భూమి శాతం చాలా ఎక్కువగా ఉంది, ఒక రాష్ట్రంలో తప్ప

(1) సిక్కిం
(2) హర్యానా
(3) పంజాబ్
(4) ఉత్తర ప్రదేశ్

**57.** Which is the biggest enterprise of the Government of India ?

(1) Railways
(2) Postal and Telegraphs
(3) Banking
(4) Shipping

భారత ప్రభుత్వానికి చెందిన అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ ఏది ?

(1) రైల్వేలు
(2) పోస్టల్ మరియు టెలిగ్రాఫ్‌లు
(3) బ్యాంకింగ్
(4) షిప్పింగ్

**58.** The Wildlife Crime Control Bureau (WCCB) in India was established in

(1) 1992
(2) 2003
(3) 2007
(4) 2015

భారతదేశంలో వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో (WCCB) ఈ క్రింది సంవత్సరాలలో స్థాపించబడింది

(1) 1992
(2) 2003
(3) 2007
(4) 2015

**59.** Which National Park is famous for the conservation of the Indian rhinoceros ?

(1) Gir National Park
(2) Bandipur National Park
(3) Kaziranga National Park
(4) Sundarbans National Park

భారతీయ ఖడ్గమృగాల సంరక్షణకు ప్రసిద్ధి చెందిన జాతీయ ఉద్యానవనం ఏది ?

(1) గిర్ నేషనల్ పార్క్
(2) బందీపూర్ నేషనల్ పార్క్
(3) కాజీరంగ నేషనల్ పార్క్
(4) సుందర్బన్స్ నేషనల్ పార్క్

**60.** The Government-led initiative in India that provides a secure online platform to store and share digital documents is

(1) KYC
(2) BHIM
(3) Digi locker
(4) Aarogya Setu

డిజిటల్ డాక్యుమెంట్లను నిల్వ చేయడానికి మరియు పంచుకోవడానికి సురక్షితమైన ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను అందించే భారతదేశం ప్రభుత్వ నేతృత్వంలోని చొరవ

(1) KYC
(2) BHIM
(3) డిజి లాకర్
(4) ఆరోగ్య సేతు

**61.** The Government of India initiative that helps users identify and remove malicious software and botnets from their devices is

(1) Cyber Swachhta Kendra

(2) Indian Computer Emergency Response Team

(3) Cyber Surakshit Bharat

(4) National Cyber Crime Reporting Portal

వినియోగదారులు తమ పరికరాల నుండి హానికరమైన సాఫ్ట్‌వేర్ మరియు బోట్‌నెట్‌లను గుర్తించి తొలగించడానికి సహాయపడే భారత ప్రభుత్వ చొరవ

(1) సైబర్ స్వచ్ఛతా కేంద్రం

(2) ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్

(3) సైబర్ సురక్షిత్ భారత్

(4) నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్

**62.** What does the Pradhan Mantri Jan Arogya Yojana (PMJAY) aim to achieve in India ?

(1) To reduce the number of health care workers

(2) To provide health insurance coverage to economically vulnerable populations

(3) To eliminate all private hospitals

(4) To improve public health education only

భారతదేశంలో ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (PMJAY) ఏమి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది ?

(1) ఆరోగ్య సంరక్షణ కార్మికుల సంఖ్యను తగ్గించడం

(2) ఆర్థికంగా బలహీనంగా ఉన్న జనాభాకు ఆరోగ్య బీమా కవరేజ్ అందించడం

(3) అన్ని ప్రైవేట్ ఆసుపత్రులను తొలగించడం

(4) ప్రజారోగ్య విద్యను మాత్రమే మెరుగుపరచడం

**63.** Which Indian city is known as Space city ?

(1) Trivendrum　　(2) Bhopal

(3) Sriharikota　　(4) Bangalore

ఏ భారతీయ నగరాన్ని అంతరిక్ష నగరం అని పిలుస్తారు ?

(1) త్రివేంద్రమ్　　(2) భోపాల్

(3) శ్రీహరికోట　　(4) బెంగళూరు

**64.** Which of the following is one of the largest public health programmes of free vaccines targeting children and Pregnant women ?

(1) Rashtriya Swasthya Bima Yojana

(2) Universal Immunization Programme (UIP)

(3) Swachh Bharat Abhiyan

(4) Pradhan Mantri Jan Arogya Yojana

పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలను లక్ష్యంగా చేసుకుని ఉచిత టీకాల యొక్క అతిపెద్ద ప్రజారోగ్య కార్యక్రమాలలో ఈ క్రింది వాటిలో ఒకటి ఏది ?

(1) రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన

(2) సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమం (UIP)

(3) స్వచ్ఛ భారత్ అభియాన్

(4) ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన

**65.** A car travels 150 km in 3 hrs. The time it takes to travel 750 km more with the same speed is

(1) 5 hrs (2) 10 hrs (3) 15 hrs (4) 20 hrs

ఒక కారు 150 కి.మీ. 3 గంటలలో ప్రయాణించినది అది మరో 750 కి.మీ. అదే వేగముతో ప్రయాణించుటకు పట్టే సమయము

(1) 5 గంటలు (2) 10 గంటలు (3) 15 గంటలు (4) 20 గంటలు

**66.** Find the next term in the following series.

RNQPOM, NPROMQ, PONMQR, OMPQRN,

(1) MPOQRN (2) MQORNP (3) MQPONR (4) MRONQP

ఈ క్రింది శ్రేణిలో తరువాతి పదం కనుక్కోండి.

RNQPOM, NPROMQ, PONMQR, OMPQRN,

(1) MPOQRN (2) MQORNP (3) MQPONR (4) MRONQP

**67.** **Statement** : All dancers are artists. Some artists are painters.

**Conclusion** : I. All artists are dancers.

II. Some painters are dancers.

Then which one of the following is correct ?

(1) I is true and II is false
(2) I is false and II is true
(3) I and II both are true
(4) I and II both are false

ప్రవచనం : నృత్య కారులంతా కళాకారులు. కొంత మంది కళాకారులు చిత్రకారులు.

ముగింపు : I. అందరు కళాకారులు నృత్యకారులు.

II. కొంత మంది చిత్రకారులు నృత్యకారులు.

అయితే ఈ క్రింది వానిలో ఏది సత్యం ?

(1) I సత్యం మరియు II అసత్యం
(2) I అసత్యం మరియు II సత్యం
(3) I మరియు II రెండూ సత్యం
(4) I మరియు II రెండూ అసత్యం

**68.** 12 men can complete a work in 16 days. In how many days will 8 men complete the same work ?

(1) 18 (2) 24 (3) 20 (4) 6

ఒక పనిని 12 మంది పురుషులు 16 రోజులలో పూర్తి చేస్తారు. అదే పనిని 8 మంది పురుషులు ఎన్ని రోజులలో పూర్తి చేస్తారు ?

(1) 18 (2) 24 (3) 20 (4) 6

**69.** A father is twice old as his son. 8 years back their ages were in the ratio 8 : 3, then present ages of father and son respectively are

(1) 46 years, 23 years
(2) 36 years, 18 years
(3) 50 years, 25 years
(4) 40 years, 20 years

ఒక తండ్రి వయస్సు అతని కుమారుని వయస్సుకు రెట్టింపు. 8 సంవత్సరాల క్రితం వారి వయస్సుల నిష్పత్తి 8 : 3 అయిన ప్రస్తుతం తండ్రి మరియు కుమారుల వయస్సులు వరుసగా ఎంత ?

(1) 46 సం॥, 23 సం॥
(2) 36 సం॥, 18 సం॥
(3) 50 సం॥, 25 సం॥
(4) 40 సం॥, 20 సం॥

**70.** A dealer sells a notebook for ₹ 39 and gains as much in percentage as the cost price of the notebook, then the cost price of notebook is

(1) ₹ 28 (2) ₹ 29 (3) ₹ 30 (4) ₹ 34

ఒక వర్తకుడు ఒక నోటు పుస్తకాన్ని ₹ 39 కు అమ్మడం ద్వారా దాని కొన్న వెలకు సమానమైన లాభశాతాన్ని పొందుతున్నాడు అయితే ఆ నోట్ పుస్తకం కొన్న వెల

(1) ₹ 28 (2) ₹ 29 (3) ₹ 30 (4) ₹ 34

71. A shopkeeper marks his goods 10% above cost-price, but allows 20% discount for cash. What is his net loss percent ?

(1) 12% (2) 8% (3) 10% (4) No loss

ఒక దుకాణదారు వస్తువుల పై ప్రకటన వెలను కొన్న వెలకు 10% ఎక్కువ ముద్రించాడు. కాని ఆ వస్తువుల పై 20% తగ్గింపు ఇచ్చాడు. అయిన అతనికి వచ్చే నికర నష్ట శాతం ఎంత ?

(1) 12% (2) 8% (3) 10% (4) నష్టము లేదు

**Directions :**

The following questions **(72 and 73)** contain four sentences which in their present arrangement lack coherence, connection and development. There is only one way of rearranging them to make a coherent passage. Choose the correct arrangement from the alternatives given and mark your answer as 1, 2, 3 or 4 in the answer sheet.

**నిర్దేశములు :**

క్రింది ప్రశ్నలలో **(72 మరియు 73)** ఒక్కొక్కటి నాలుగేసి వాక్యాలను కలిగియున్నది. వాటి ప్రస్తుత క్రమములో ఆ వాక్యాలలో ఏ విధమైన సమన్వయము గానీ, సంబంధము గానీ, వికాసము కానీ లేదు. వాటిని సవరించి, ఒక క్రమములో పెట్టినప్పుడు మాత్రమే సమన్వయముగల పరిచ్ఛేదముగా ఏర్పడుతాయి. క్రింద సూచించిన క్రమములలో సరియైనది ఎన్నుకొని, మీ సమాధానాన్ని 1, 2, 3 లేదా 4 మీ సమాధాన పత్రాలలో గుర్తించండి.

72. a. He has two sisters and one brother.

b. He took responsibility for the family and made them all well settled.

c. His father died due to ill health.

d. Raju is the eldest son in the family.

(1) a d b c (2) d b a c (3) d a c b (4) d c a b

a. అతనికి ఇద్దరు అక్క చెల్లెళ్ళు మరియు ఒక సోదరుడు ఉన్నారు.

b. అతడు కుటుంబ బాధ్యతను స్వీకరించి, అందరినీ స్థిరపరిచాడు.

c. అతని తండ్రి అనారోగ్యం వల్ల చనిపోయాడు.

d. రాజు ఆ కుటుంబంలో పెద్ద కొడుకు.

(1) a d b c (2) d b a c (3) d a c b (4) d c a b

**73.** a. Among them, more than 60 are poisonous whereas forty plus are mildly poisonous and about 180 are nonpoisonous.

b. The Indian cobra is one of the feared snakes in the world.

c. Snakes are reptiles.

